నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,12 డిసెంబర్ 2024

పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన డీఎస్పీ సాయి ప్రశాంత్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి,జడ్డంగి పోలీస్ స్టేషన్లను , సర్కిల్ ఆఫీస్ లను రంపచోడవరం డి ఎస్ పి సాయి ప్రశాంత్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లను, సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఉన్న కేసులు పెండింగ్ వివరాలు ఇకపై కేసులు ముందుకు తీసుకెళ్లాలన్న, క్లోజ్ చేయాలన్న ఇన్వెస్టిగేషన్ చేయాలన్న వాటిపై చర్చించి అధికారులకు ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.. స్టేషన్ లో రికార్డులు పరిస్థితి, వాటి మెయింటెనెస్ సక్రమంగా జరుగుతుందా లేదా అలానే సిబ్బందితో (హెూమ్ గార్డ్స్, కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు) కూర్చుని వారి సాధకబాధకాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రాజవొమ్మంగి స్టేషన్ లో11 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. డివిజన్ పరిధిలో గంజాయి నిర్మూలనకు చెక్ పోస్టులు పట్టిష్టంగా ఏర్పాటు చేసామని సిబ్బంది రేయం భవళ్లు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. స్మగ్లర్లు గంజాయి ట్రాన్స్పోర్ట్ కు మెయిన్ రోడ్లు కాకుండా సైడ్ రూట్స్ ఎంచుకున్నారని దాని కట్టడికి సన్నాహాలు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం బ్రిటిష్ కాలంలో నిర్మించినటువంటి పాత పోలీస్ స్టేషన్, విప్లవ వీరుడుఅల్లూరి సీతారామరాజు దాడి చేసిన స్టేషన్ పరిశీలించి అందులో ఏర్పాటు చేసిన సీతారామరాజు కుటుంబ సభ్యుల ఫోటోలు, పోరాట పటిమ చిత్రపటాలు ఆసక్తిగా తిలకించారు. డిఎస్పి వెంట సిఐ సన్యాసి నాయుడు, ఎస్ఐలు ఈ ఎల్ నరసింహ మూర్తి, చిన్న బాబు, స్పెషల్ బ్యూరో హెచ్ సి దుర్గారావు, సిబ్బంది ఉన్నారు.

ఆదివాసులకు రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్ (3898/90) డిమాండ్

చింతూరు,మేజర్న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో చింతూరు ఐటిడిఏ ఎదురుగా బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రాంతంలో చదువుకున్న ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి రంగాలలో భద్రత కోసం చట్టం చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. రెండో రోజు దీక్షలను మడకం దూలయ్య ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలో షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉన్న ఆదివాసి అభివృద్ధి కొరకు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 46 ప్రకారం వెనుకబడిన ఆదిమ తెగల కోసం ప్రత్యేకమైన విద్య ఉద్యోగ ఆర్థిక అభివృద్ధి కోసం. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1986 కాలంలో షెడ్యూలు తెగలకు 100% రిజర్వేషన్ కల్పించాలని జివో 19 జారీ చేసిందని, తద్వారా రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్,

ఆదిలాబాద్ జిల్లాలలో 50 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించడం జరిగింది అని అన్నారు. ఆదివాసుల భాషా, సాంస్కృతులు, చరిత్ర భిన్నమైనటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూలు ఆదిమ తెగలకు ప్రత్యేకమైన భాషా సంస్కృతి సాంప్రదాయాలు అలవాట్లు, ఆచారాలు, జీవన శైలి, కళలు కూడా ప్రత్యేకమైనవి. అందుకనే గిరిజనేతర్లు బోధన వలన షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని గమనించిన ప్రభుత్వం దీనిపై అధ్యయం చేసి 2000లో జీవో నెంబర్ 3ను తీసుకురావడం జరిగిందని దీనిని సుప్రీమ్ కోర్ట్ రద్దు చేసినందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టిఏసి తీర్మానాన్ని ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి యువతకు ఉద్యోగ భద్రత కోసం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అలానే అల్లూరి సీతారామ జిల్లా విస్తీర్ణం చాలా పెద్దదిగా ఉండటం వలన ఆదివాసులకు ఎటపాక నుండి పాడేరు వెళ్లడానికి ఆదివాసి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నందున రంపచోడవరం డివిజన్లోని 7 మండలాలు, చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలు, పోలవరం అసెంబ్లీ పరిధిలోని ఏజెన్సీ మండలాలను కలుపుతూ రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం చినవీరభద్రం, పులి వీరయ్య, సోడీ రాఘవయ్య, సోడి ప్రసాదు, రవ్వ ప్రసాదు, పైద ముత్తయ్య, సున్నం కన్నయ్య, సవలం కోటి తదితరులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన రిలే నిరాహార దీక్షలో పి.రమేష్,నరేష్,పి.లక్ష్మణ్,బాయమ్మ, ప్రియాంక, టీ.కోటేష్,టి.కన్నారావు,రవ్వప్రసాద్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సౌకర్యార్థం మార్చురీ ఫ్రీజర్

- కానూరు సర్పంచ్ భావన మధు

పెరవలి, మేజర్ న్యూస్ : పేద కుటుంబాలలోని ఎవరైనా మృతి చెందుతే వారి మృతదేహాలు భద్రపరచడానికి భౌతిక కాయాలను స్మశాన వాటిక లకు తరలించడానికి మార్చురీ ఫ్రీజర్ వ్యాన్ ఎంతగానో ఉపయోగపడతాయని కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు అన్నారు. డిసెంబర్ 11వ తేదీ బుధవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో దాతటి రాము మార్చురీ ఫ్రెజర్ వ్యాను బహుకరించారు. వాటిని సర్పంచ్ మధు, వైస్ సర్పంచ్ అనపర్తి నరసింహమూర్తి, కూటమి నాయకులు అనపర్తి సత్తిపండు బూరుగుపల్లి రాజు, వెన్నపు సుధాకర్, పెదపోలు వెంకట రాముడు, కోలా సీతారాముడు, రంకిరెడ్డి ప్రసాద్ తదితరులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఎక్సైజ్ దాడులలో 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం

- 7 మద్యం సీసాలు స్వాధీనం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని సుబ్బయమ్మపేట గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, అలాగే పెద్దాపురం మండలంలోని చంద్రమాంపల్లి గ్రామంలో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, అతని వద్ద నుండి 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ వినూత్న రీతిలో నిరసన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : తమ డిమాండ్ల సాధనకై సమ్మె బుధవారం నాటికి మూడవ రోజు చేరుకుంది. ఈ సమ్మెలో ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు సుంకర నాగేశ్వరరావు, రమణ, వాకాడ భాస్కర్, ప్రశాంత్, ఆకుల రామకృష్ణ, సోని, సత్తిరాజు, శివకోటి సాయి, గుడిసి నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సమ్మె చేస్తున్నామన్నారు. టెక్నికల్, నాన్ టెక్నికల్‌కు జీతం రూ.29,200 నుండి రూ.24,200 ఇవ్వాలని, 15 సం.లు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలని, 55 ఆదివారాలు, 17 దేశ, జాతీయ, రాష్ట్ర పండుగల 72 రోజులను సెలవులగానైనా ప్రకటించాలని, లేదా వేతనదారులుగా ప్రకటించాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు రూ.10 లక్షల రూపాయలు, అలాగే అంగవైకల్యం పొందినవార్కి రూ.5 లక్షలు ఇస్తూ, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, సీనియార్టి ప్రాతిపదికన జీతాలు చెల్లించాలని, హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలని, కార్మికులము కాబట్టి మాకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని వంటి డిమాండ్లతో సమ్మె బాట పట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ ఇంజనీరింగ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

విద్యావేత్త ఆదినారాయణకు ప్రముఖుల నివాళులు

కాకినాడ,మేజర్న్యూస్ : నెహ్రూ విద్యాసంస్థలు మరియు ఎంఎస్ఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ తండ్రి మతుకుమిల్లి ఆదినారాయణ మృతి ప్రైవేట్ విద్యాసంస్థలకు తీరని లోటని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అశోక్‌నగర్‌లో నిర్వహించిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ ప్రమాణాలకు ధీటుగా అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ విద్యాబోధన అందించిన ఘనత ఆదినారాయణకు దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ అధ్యక్షునిగా ఉంటూ ఎయిడెడ్ పాఠశాలల బలోపేతానికి, మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేశారన్నారు. ఆదినారాయణకు ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఆదినారాయణ వేలాది మంది విద్యార్థులకు విద్యా ప్రధాత, వందలాది మంది ఉపాధ్యాయులకు జీవనాభ్యుదయ ప్రధాత అని, నేటి తరానికి, విద్యా రంగానికి స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సంగిశెట్టి అశోక్, టిడిపి నాయకులు మల్లిపూడి వీరు, రాయుడు నాగేశ్వరరావు, అమన్‌జైన్, వైసిపి నాయకులు జెడి.పవన్, సుంకర విద్యాసాగర్, యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఆదర్శ కళాశాలల ఛైర్మన్ పి.కనకరాజు, సామా ఈశ్వరరావు, సుజ్ఞాన్, నారాయణ, సురేష్, ప్రకాష్, బేగ్, ఇదయతుల్లా, ఆదినారాయణ కుమారులు శ్రీసత్యనారాయణ, శ్రీవిజయ్, శ్రీకృష్ణ, కుటుంబ సభ్యులు, ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు పిజెఎస్ పౌల్ ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం పంపిణీ చేశారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని పలు గ్రామాల్లో పిజెఎస్ పౌల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అంతర్జాతీయ సువార్తీకులు డాక్టర్ పిజె స్టీఫెన్ పౌల్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్, ఎస్టీ బాలురు హాస్టల్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అందులో భాగంగా ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలోని ఎంసిహెచ్ భవనానికి రూ. 15 లక్షలు విలువైన ఆసుపత్రి సామగ్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా ఎస్టీ బాలురు హాస్టల్ కు రూ.7 లక్షలు విలువైన సామాగ్రిని అందజేశారు. అనంతరం బోర్నగూడెం గ్రామంలో సెమీ క్రిస్మస్ నిర్వహించి, సుమారు 500 మంది పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. దానితో పాటు రంపచోడవరం చుట్టు పక్కల ప్రాంతాలలోని చర్చీలను దర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ప్రవీణ్, సోజు ప్రకాష్, కిషోర్, జాన్, డాక్టర్ రోహిణి, డాక్టర్ ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

కోతులుగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద 1000 కేజీల గంజాయి పట్టివేత

కూనవరం, మేజర్ న్యూస్ : కోతులు గుట్ట క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా డబ్ల్యుబి57డి7843 నెంబరు గల లారీలో గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా కూనవరం ఎస్సై లతా శ్రీ తమ సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం 11 గంటలకు లారీని స్వాధీనం చేసుకొని కూనవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాలలోకి వెళితే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి బియ్యం రవాణా చేస్తూ తిరుగు ప్రయాణంలో కాకినాడ నుండి ఒరిస్సా రాష్ట్రంలోని కలిమిల చేరుకొని సమాల్ దేవ్ అనే వ్యక్తి ద్వారా గంజాయి కొనుగోలు చేసుకుని లారీలో లోడ్ చేసుకొని కూనవరం వైపుగా భద్రాచలం వెళుతుండగా మధ్యలో కోతులు గుట్ట క్రాస్ రోడ్డు వద్ద లారీని పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ కేసులో హర్యానా పశ్చిమ బెంగాల్ ఉత్తర ప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు భాగస్వాములుగా ఉన్నారు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన శ్యామ్ దే పశ్చిమ బెంగాల్ కు చెందిన మసుధల్ ఇస్లాం హసేన్ హర్యానాకు చెందిన కుమార్ దినేష్ కలకత్తా కు చెందిన షేక్ ఆక్టర్ షేక్ సహలాం పాల్గొన్నారు అని ఎటపాక సీఐ కన్నపరాజు కూనవరం ఎస్సై లతా శ్రీ తెలిపారు.

షష్టి సందర్భంగా కాపవరంలో వైభవంగా సప్తాహ కార్యక్రమం

- ఆలయం నిర్మించి నేటితో 75 ఏళ్లు

పెరవలి, మేజర్ న్యూస్ : కాపవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలో షష్టి సందర్భంగా ఏర్పాటుచేసిన సప్తాహ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. డిసెంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం నాలుగు గంటల నుండి స్వామివారి సప్తాహం కార్యక్రమం ప్రారంభించామని 7 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం డిసెంబర్ 13వ తేదీ శుక్రవారం వరకు జరుపబడుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. డిసెంబర్ 6 వ తేదీ రాత్రి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది డిసెంబర్ 7వ తారీకు స్థిరవారం తెల్లవారుజాము నుండి స్వామివారి దర్శనం అనంతరం గ్రామోత్సవం నిర్వహించామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. సప్తాహం కార్యక్రమం సందర్భంగా సందర్భంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. డిసెంబర్ 13వ తేదీ శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమంతో సప్త కార్యక్రమం స్వామివారి ఉత్సవాలు ముగుస్తాయని వారు తెలియజేశారు. ఆలయం నిర్మించి 75 సంవత్సరాలు పూర్తయినందున ఈసారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

పొల్యూషన్ వాహనాన్ని ప్రారంభించిన పిఠాపురం సీఐ శ్రీనివాస్

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : ఉప్పాడ గ్రామంలో శ్రీకృష్ణ ట్రావెల్స్ వ్యవస్థాపకుడు సోమిరెడ్డి నారాయణరావు ఏర్పాటుచేసిన పొల్యూషన్ వాహనాన్ని పిఠాపురం సిఐ శ్రీనివాస్, యు.కొత్తపల్లి మండలం ఎస్సై వెంకటేష్, జనసేన రాష్ట్ర నాయకులు, కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ జ్యోతుల శ్రీనివాస్, జనసేన రాష్ట్ర నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావులు బుధవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ. ప్రతి వెహికల్‌కి తప్పనిసరి పొల్యూషన్ చేయించుకోవాలని వాళ్లు కోరారు.

జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండించిన అంబాజీపేట జర్నలిస్టులు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : సినీ నటుడు మోహన్ బాబు ఇంట్లో ఏర్పడ్డ వివాదాలకు సంబంధించి కవరేజ్‌కి వెళ్ళిన మీడియా మిత్రులపై మోహన్‌బాబు దాడి హేయమైన చర్యగా ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు అభివర్ణించారు. అంబాజీపేట పాత్రికేయ సోదరులంతా కలిసికట్టుగా వెళ్లి పురవీధులలో ప్రదర్శన నిర్మించారు. సమాజం కోసం సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతగా పనిచేస్తున్న మీడియాపై నటుడు మోహన్‌బాబు దుర్భాషలాడుతూ... మైకు లాక్కుని వీడియో జర్నలిస్టుపై దాడి చేయడం దారుణం అన్నారు. ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పళ్ళ సూర్య ప్రకాశరావు, మాజీ అధ్యక్షులు మద్దింశెట్టి శ్రీనివాస్, మట్టపర్తి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు అంబాజీపేట చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్సై కే.చిరంజీవికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఇక్కడ నుండి తిరిగి ప్రదర్శనగా బయలుదేరి తాసిల్దార్ జె.వెంకటేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోది జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు సీ.ఎన్.మూర్తి, మాలే వెంకట దుర్గాప్రసాద్, కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఎంట్రికోన ఉప సర్పంచ్ రాజీనామా

అల్లవరం, మేజర్ న్యూస్ : మండలంలోని ఎంట్రికోన ఉప సర్పంచ్ పదవికి కన్నిపాముల శ్రీలత బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్‌కు రాజీనామా పత్రం స్వయంగా అందించారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

పాముకాటుతో మహిళలకు తీవ్ర అస్వస్థత

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి శ్రీరామ్ నగరానికిచెందిన సోమిరెడ్డి లోవకుమారి(26) పాము కాటు వేయడంతో తీవ్ర అశ్వస్థతకు గురైంది. లోవ కుమారి బుధవారం ఉదయం బట్టలు ఉతకడానికి గ్రామ సమీపంలో గల వట్టిగడ్డ కాలువలో దిగి బట్టలు ఉతుకుతుండగానీటిలో పాము కాటువేయడంతో కుటుంబ సభ్యులు స్థానిక పి హెచ్ సికి తరలించగా వైధ్యాధికారి సుష్మ వైద్య చికిత్సలు అందించారు.

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయడంలో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలని రంపచోడవరం మండల అభివృద్ధి అధికారి సుండం శ్రీనివాసు దొర సూచించారు. రంపచోడవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులుతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో హౌస్ హెల్డ్ సర్వే, బ్యాంక్ ఖాతాలు ఆధార్ లింకింగ్, పాఠశాలలు, హాస్టల్స్ ఇన్సుఫిక్షన్స్, సిటిజన్ మిస్‌మేచింగ్, పీసా గ్రామసభలు నిర్వహణ, సస్టెన్బుల్ డవలఫమెంట్ గోల్స్, వివిధ శిక్షణ కార్యక్రమాలు గురించి రిప్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో సుండం శ్రీనివాసు దొర, ఏవో పి.జయంతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ఎటపాక,మేజర్‌న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతురు డివిజన్ పరిధిలో ఎటపాక మండలం నెల్లిపాక యందు బుధవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రాంతంలో చదువుకున్న ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి రంగాలలో భద్రత కోసం చట్టం చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. రెండో రోజు దీక్షలను సవలం వెంకటేష్, ఉమ్మలా దుర్గరెడ్డి, మీడియం సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ 46 ప్రకారం వెనుకబడిన ఆదిమ తెగల కోసం ప్రత్యేకమైన విద్య ఉద్యోగ ఆర్థిక అభివృద్ధి కోసం, 1986లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జివో 19 జారీ చేసిందని, తద్వారా రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో 50 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించడం జరిగింది అని అన్నారు. ఆదివాసుల భాషా, సాంస్కృతులు, చరిత్ర భిన్నమైన

వన్నారు. గిరిజనేతర్లు బోధన వలన షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని గమనించిన ప్రభుత్వం 2000లో జీవో నెంబర్ 3 ను తీసుకురావడం జరిగిందని, దీనిని సుప్రీమ్ కోర్ట్ రద్దు చేసినందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టీఏసి తీర్మానాన్ని ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి యువతకు ఉద్యోగ భద్రత కోసం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి జిల్లా ప్రకటించాలని, 100% రిజర్వేషన్‌లు కల్పించాలని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎటపాక మండల తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెనుబల్లి కుమారి, మాజీ ఎంపీపీ పొడియం శ్యామలత, కణితి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ పోడియం శ్యామలత, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మల దుర్గారెడ్డి, సవలం వెంకటేష్, కుర్సం రాజశేఖర్, సవలం వెంకటేష్, ఉమ్మలా దుర్గ రెడ్డి, ఊకె కిరణ్ కుమారి, పొడియం శ్యామలత, పోలమంచి తమ్మయ్య, ఇర్ప నాగరాజు, పూనెం అంజిబాబు, తెల్లం నాగరాజు, సోయం ప్రవీణ్ కుమార్, సోయం రామ్ ప్రసాద్, తాటి ముద్దరాజు, మీడియం సురేష్, పెనుబల్లి రాజేష్, ముర్రం నాగరాజు, తెల్లం జంపన్న, గుండి లక్ష్మయ్య తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

సర్పంచులు,కార్యదర్శులకు శిక్షణా తరగతులు

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్పంచులు, కార్యద ర్శులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించను న్నట్లు ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు తెలిపారు. స్థానికత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై తరగతులు నిర్వహి ంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 12 నుండి 20వతేదీలోపు రెండు విడతలుగా తరగతులు నిర్వహి స్తామని,ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతాయని ఎంపీడీవో తెలిపారు. తరగతులకు నిర్దేశించిన వారు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు,రేపు సర్పంచ్‌లు,కార్యాదర్శులకు శిక్షణ

భీమడోలు,మేజర్‌న్యూస్ : భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరం వేదికగా గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్.ఎస్.డి.సి) . శిక్షణా కార్యక్రమం రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు.

ఈనెల 12 ,13వ తేదీల్లో నిర్వహించే శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్, రిసోర్స్ పర్సన్ గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవహరిస్తారన్నారు.. దీనికి ఆగడాల లంక, చెట్టున్న పాడు, కోరుకొల్లు, లక్ష్మీపురం, గుండుగొలను ఒకటి రెండు మూడు సచివాలయాల కార్యదర్శులు సూరప్ప గూడెం, అంబరుపేట, కురెళ్ళగూడెం గ్రామాలకు చెందిన బాధ్య లు హాజరు కావాల్సి ఉందన్నారు. ఇదేవిధంగా రెండవ విడతగా ఇదే వేదికపై ఈనెల 17,18 తేదీల్లో నిర్వహించే తరగతులకు కోర్సు డైరెక్టర్‌గా పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి వ్యవహరిస్తారన్నారు. తరగతులకు పూళ్ళ, భీమడోలు గ్రామపం చాయతీలకు చెందిన ఒకటి, రెండు, మూడు గ్రామ సచివా లయాల బాధ్యులు. దుడ్డేపూడి, కోడూరుపాడు, పొలసానిపల్లి గ్రామాలకు చెందిన బాధ్యులు హాజరవుతారన్నారు.

'సూర్య' కథనానికి స్పందన

- డిప్యూటేషన్ పై ఉపాధ్యాయుల నియామకం

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: "గురుకులాల్లో ఉపాధ్యాయులు లేరా" అనే శీర్షిక సూర్య దినపత్రికలో ప్రచురతమైన కథనానికి స్పందించిన ఐటీడీఏ అధికారులు గురుకుల పాఠశాలలకు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై నియమించారు. బర్రింకలపాడు గురుకుల పాఠశాలలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో వారి స్థానంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులను సబ్జెక్టుకు ఒక్కరు చొప్పున ఏడుగురు ఉపాధ్యాయులను నియమించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్వామి తెలిపారు. సూర్య దినపత్రికలో కథనాన్ని ప్రచురించి ఉపాధ్యాయులను నియమించటానికి కృషిచేసిన పాత్రికేయులకు సూర్య దినపత్రిక యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

13న పెదవేగి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదవేగి,మేజర్ న్యూస్ : పెదవేగి మండలం, పెదవేగి సెక్షన్ పరిధిలో గల కవ్వగుంట సబ్ స్టేషన్ మరమత్తులు , అభిరుద్ధి మరియు చెట్లు కొమ్మలు పనులు నిమిత్తము 13 వ తేదీన అనగా శుక్ర వారము ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

దీనికారణంగా కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో గల జగన్నాధపురం ,గార్లమడుగు, కవ్వగుంట ,సూర్యారావుపేట పరిసర గ్రామాలకు 13వ తేదీన అనగా శుక్రవారము ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సం ఫరా నిలిపివేయబడును. కనుక రైతులు వినియోగదారులు గమనించి సహకరించ వలసినదిగా అంబేద్కర్ కోరారు.

జాబ్ మేళాలో 19 మందికి ఉద్యోగాలు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ ఐ.టీ.ఐ కళాశాల సత్రంపాడులో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు 36 మంది యువత హాజరు కాగా 19 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు, తెలిపారు.ఈ జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీ, ఎల్.ఐ.సి, శ్రీరామ్ చిట్స్‌ల కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రజిత, ఇ.ఓ.వి.జి వి. వరలక్ష్మి, ఎట్క.పి ప్రవీణ్, జిల్లా ప్లేసిమెంట్ అధికారి కె.ప్రవీణ్, కోఆర్డినేటర్ శ్యామ్, రాజేశ్వరి, పాల్గొన్నారు.

సుందరయ్య గ్రంథాలయం, ప్రజాశక్తి బుక్ హౌస్ పున:ప్రారంభం

ఏలూరు,మేజర్ న్యూస్ : అభ్యుదయ సాహిత్యానికి నిలువెల్ల ప్రతిరూపం సుందరయ్య గ్రంథాలయం, ప్రజా శక్తి బుక్ హౌస్ అని ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపర్నెంట్ రావి గోపాలకృష్ణయ్య అన్నారు. బుధవారం స్థానిక పవర్ పేట వద్ద ఉన్న సుందరయ్య గ్రంథాలయం,ప్రజాశక్తి బుక్ హౌస్ ను పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి గోపాలకృష్ణయ్య గ్రంథాలయం ప్రారంభిం చగా, గ్రంథాలయాల రాష్ట్ర నాయకులు లేళ్ళ వెంకటేశ్వరరావు బుక్ హౌస్‌ను ప్రారంభించారు.

అనంతరం గ్రంథాలయ నిర్వ హణ కంది విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో రావి గోపాల కృష్ణయ్య, లేళ్ళ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, ప్రజాశక్తి మేనేజర్ పి.నారా యణరాజు, డెస్క్ ఇన్చార్జి వి.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయం బుక్ హౌస్ ద్వారా పేద విద్యార్థులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభ్యుదయ సాహిత్య అందించడం కోసం ఏర్పాటు చేస్తామన్నారు. గ్రంథాలయం నిర్వహణలో పాటు ప్రజాశక్తి బుక్ హౌస్ నడపటం దానిని ప్రజలందరకు అవసరం అన్నారు. రానున్న కాలంలో సేవా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఇక్కడ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం ఇసాక్, సిహెచ్ సుందరయ్య, టిపిఆర్ దొర, పిచ్చిక అదిశేషు,ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవరి 19న మాధ్వవివాహ పరిచయ వేదికలో రుక్మిణి కళ్యాణం

రాజమండ్రి, మేజర్‌న్యూస్ : ఆంధ్ర మధ్వ సమాఖ్య కమిటీ ఆధ్వర్యంలో జనవరి 19న వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఉత్తరాది మఠాధిపతులైన సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో నిర్వహించదలచినట్లు కమిటీ కార్యదర్శి కందాల నరసింహారావు తెలిపారు. స్థానిక గోదావరి గట్టు సమీపాన ఉన్న మల్లిగా సత్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కమిటీ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ఆయన ప్రస్తావిస్తూ వధూవరుల పరిచయ వేదిక రోజున రుక్మిణి కళ్యాణం నిర్వహించాలని కమిటీ నిర్ణయించిందన్నారు. రుక్మిణి కళ్యాణం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జరుగుతుందన్నారు. అనంతరం పరిచయ వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుంది తెలిపారు. వివాహాలు జరగడానికి ఆలస్యము గాని ఆటంకాలుగాని ఉన్న యెడల శ్రీ రుక్మిణి కళ్యాణం జరిపించుకుంటే ఆ దోషాలు సమసిపోయి వివాహము త్వరగా అవుతుందన్న దృఢమైన నమ్మకం అందరిలో ఉందని, వధూవరులకు శీఘ్రంగా వివాహం జరగాలన్నదే మా ప్రధాన ఆకాంక్షగా సమావేశం అభిప్రాయపడిందన్నారు. వధూవరుల పరిచయ సభలో పాల్గొనేవారు ముందుగా వారి వివరాలను తెలియపరచాల్సి ఉంటుందని, అంతేకాకుండా రుక్మిణి కళ్యాణం కార్యక్రమంలో పాల్గొనేవారు తమ గోత్రనామాలను ముందుగా పంపించాల్సింది ఉంటుందన్నారు. పెళ్లి వయసు వచ్చిన వారందరూ వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా ఆడపిల్లల వివరాలను కూడా అందజేయడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం మండలం ఇర్లపల్లి లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఆశ్రమ పాఠశాలను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి బుధవారం సందర్శించారు. ఇర్లపల్లి ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల సాధారణ పరిశీలనలో భాగంగా పాఠశాల రికార్డులను ఎమ్మెల్యే శిరీష దేవి పరిశీలించారు. అదేవిధంగా స్కూల్‌లో విద్యార్థులకు సౌకర్యాలు, సమస్యలు గురించి ఎమ్మెల్యే శిరీష దేవి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థుల చదువులు, ఆరోగ్యం గురించి మాట్లాడడం జరిగింది. విద్యార్థులు అందరూ ఉన్నత శిఖరాలకు ఎదగాలనే లక్ష్యంతో మంచిగా చదువుకోవాలని ఎమ్మెల్యే శిరీష దేవి సూచించడం జరిగింది. తర్వాత పాఠశాలలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల నిర్వాహకులకు సూచించడం జరిగింది. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల నిర్వాహకులు శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే శిరీష దేవి సూచించారు.

రాజవొమ్మంగి పిహెచ్‌సీని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌ఓ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి పీహెచ్సిని జిల్లా మెడికల్ ఆఫీసర్ జమాల్ బాషా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి వివరాలు, వార్డులో పేషెంట్లకు అందుతున్న వైద్యం తీరు పరిశీలించారు. హాస్పిటల్‌కి వచ్చిన రోగులకు తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఏడు పీహెచ్ సి లు మంజూరు అయినట్లు తెలిపారు. అలానే పేషెంట్లను సకాలంలోతరలించడానికి సంక్రాంతికి ఏడు కొత్త అంబులెన్స్ లు రానున్నట్లు జిల్లా ఆఫీసర్ తెలిపారు. జిల్లాలో లక్ష మందిలో 265 మాతా శిశ మరణాలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఎమోనియా వల్ల ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరడం వల్ల శిశు మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు.మాతా శిశు మరణాల అరికట్టడంలో భాగంగా వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది గ్రామ గ్రామాన్న తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకుఅవగాహన కల్పిస్తున్నామన్నారు. స్థానిక వైద్య అధికారి సుష్మ, సిబ్బంది ఉన్నారు.

బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై బుధవారం జిల్లాలో ఏలూరు ,నూజివీడు ,జంగారెడ్డిగూడెం ,పోలవరం సబ్ డివిజన్లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీని నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ అభయ మహిళా రక్షక దళ సభ్యులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూళ్లు ,కాలేజీలు ,బస్టాండ్లు తదితర ప్రదేశాలలో మహిళలపై ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా అభయ రక్షక మహిళ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అభయ రక్షక మహిళ దళ సభ్యులు మహిళలకుగాని ఎవరికి అయినా అత్యవసరమైనటువంటి పరిస్థితుల్లో వెను వెంటనే పోలీసువారి సహాయం పొందాలంటే డయల్ 112 ఫోన్ చేసిన పది నిమిషాల వ్యవధిలో బాధితులకు రక్షణ కల్పించేలాగా జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన అభయ రక్షక మహిళా సిబ్బంది బాధితులకు సత్వర రక్షణను కలగ చేస్తారని మహిళా సిబ్బంది ప్రజలకు మహిళలకు విద్యార్థినిలకు భరోసా కల్పించారు స్కూళ్ల ,వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటున్నటువంటి బాలికలకు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ లను గురించి విద్యార్థినులకు అభయ టీం సభ్యులు తెలియచేస్తూ మీ చుట్టు పక్కల ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అనుమానం కలిగిన వెంటనే మీరుగానీ మీ పెద్దలతోగాని డయల్ 112కుగాని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వాట్సాప్ నెంబర్ 9550351100 సమాచారాన్ని అందించిన ఎడల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు అని అవగాహనను అభయ టీం సభ్యులు విద్యార్థులకు తెలియచేశారు.

ఐదుగురు సెయింట్ థెరిస్సా అధ్యాపకులకు డాక్టరేట్లు

ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన ఐదుగురు అధ్యాపకులు విజయవంతంగా డాక్టరేట్ పట్టాలను పొందారు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకులు, పీజీ డైరెక్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అయిన డాక్టర్ సుశీల మ్యాథమెటికల్ అప్లికేషన్ ఇన్ మోడలింగ్ అండ్ యుటిలైజేషన్ ఆఫ్ రోబోట్స్ ఇన్ సిట్యుయేషన్ ఆఫ్ పాండేమిక్ అనే అంశంపై ఆమె చేసిన విశేషమైన పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టాను పొందారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆంగ్ల అధ్యాపకు రాలు డాక్టర్ సిస్టర్ మరియా క్రిస్టియా పాపల్ ఎన్సైక్లికల్స్లో సోషియో ఎన్విరాన్మెంటల్ ఎథిక్స్ రివ్యూ ఆఫ్ ద పీరియడ్ (1891 -- 2020) పై ఆమె చేసిన అధ్యయనానికి డాక్టర్ పటాను సాధించారు. ఆంగ్ల విభాగానికి చెందిన డాక్టర్‌గాలి దుర్గా వైష్ణవి" సమకాలీన రచయిత్రులు కవితా కేన్, నేటెడ్ రాసిన భారతదేశం, గ్రీక్ ప్రాణాల రచనలలో స్త్రీ:గుర్తింపు 'అనే అంశంపై పరిశోధన చేశారు. అదే విభాగానికి చెందిన డాక్టర్ దాసరి మణి భాగ్యశ్రీ" ప్రవాస సాహిత్యకారులైనచిత్ర బెనర్జీ దివాకారుని అమ్మండ ఎలియట్ రచనలలో పురాణాలు జానపద సాహిత్యం" అనే అంశంపై పరిశోధన గావించారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ ఎం షారోన్ సుష్మ విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ నుంచి పాలలో మైక్రో ప్లాస్టిక్లను గుర్తించడం వాటి వర్ణన అనే అంశంపై పరిశోధన గావించి డాక్టరేట్ పట్టాను పొందారు. డాక్టరేట్ పట్టాలను పొందిన అధ్యాపకులను ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కారం

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: రెవెన్యూ సదస్సులో రైతులు తమ సమస్యలను దరఖాస్తు చేసుకుంటే పరిష్కారానికి కృషి చేయనున్నట్లు డి ఎల్ పి ఓ రజవుల్ల, డిప్యూటీ తాసిల్దారు ఉదయ్ పేర్కొన్నారు. బుధవారం పూచికపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జడ్పిటిసి మల్లం వసంతరావు ఇచ్చేశారు. రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రతి రైతు భూ సమస్య ఉంటే సదస్సులను ఉపయోగిం చుకోవాలని సూచించారు. పూచికపాడు గ్రామానికి స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి ఇవ్వడం లేదంటూ వినతిపత్రాన్ని అందించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు దారి కేటాయించి నప్పటికీ ఓ గిరిజన రైతు కంచి అడ్డుగా వేసి స్మశానానికి వెళ్లకుండా దౌర్జన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాల్సిందిగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ శాఖ పి అప్పారావు, వీఆర్వో తిరుపతమ్మ, వీఆర్ఏ. రవితేజ, పి అనిల్, ఉప సర్పంచ్. కుమ్మరపల్లి పుల్లారావు, కూటమి నాయకులు వీరంకి పాపారావు, కర్పూరం మురళీకృష్ణ, మడివి నారాయణ రైతులు పాల్గొన్నారు.

పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసికి అనుమతి

భీమడోలు,మేజర్ న్యూస్ : పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానమంత్రి శ్రీ పాఠశాలగా. ఎంపికైన నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి. పాఠశాల స్థాయిలో నేషనల్ క్యాడెట్ కోర్(ఎన్సిసి) ప్రథమ సంవత్సరం. నిర్వహణకు అనుమతి లభించిందని ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం ఆర్మీ వింగ్‌లో ప్రవేశానికి. అర్హత పోటీలు నిర్వహించినట్లు చెప్పారు

క్యాడెట్ల ఎంపికను ఎన్సిసి విభాగం కమాండెంట్ అధికారి కర్నల్ అమిత్ పాండే, ఎన్సిసి ఆఫీసర్ నాయక్ సుబేదార్ వినోద్ కుమార్, హవల్దార్ దర్శన్ నాగ్ వంశీ చేపట్టారన్నారు. ఈ సందర్భంగా 14 మంది బాలురు,19 మంది బాలికలు క్యాడెట్ల.గా అర్హత సాధించారన్నారు కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి విభాగం ఎఎన్ఒ. కె.వెంకటేష్ పాల్గొన్నారు.